**కింది మెట్టుమీదివాడు పైమెట్టుకు చేరుకున్నట్టు పగటికలలు కనడం కమ్మగానే వుంటుంది. కానీ, తన అసలు స్థానమే తనకుంటుందని, తర్వాతయినా తప్పక తెలుసుకుంటాడు.**

# అసలు స్థానం



జొన్నలగడ్డ. రామలక్ష్మి

అప్పారావు సెకండ్ ఫారం దాకా చదువుకున్నాక - స్కూలుకు స్వస్తి చెప్పాడు. అతనికింకా చదువుకోవాలనుంది. కానీ, పరిస్థితు లనుకూలించలేదు. అతని తండ్రి రిక్షా లాగి బ్రతికేవాడు. తల్లి నాలుగిళ్ళలో పని చేసేది. వీళ్ళిద్దరికీ అప్పారావుకాక ఇంకా ఒక కొడుకూ, కూతురూ కూడా ఉన్నారు. సుఖజీవనంకోసంకాక - తాత్కాలికంగా దేనికో డబ్బు అవసరపడితే అప్పారావు తండ్రి వేసక్టమీ ఆపరేషన్ చేయించుకున్నాడు అప్పారావు సెకండ్ ఫారంలోకి వచ్చేక అతను తీవ్రంగా జబ్బు పడ్డాడు. ఫలితంగా అప్పారావు కూలిపనులకు వెళ్ళవలసి వచ్చింది.

అదే ఏ మధ్యతరగతి సంసారో అయితే తన తల తాకట్టు పెట్టయినా కొడుకుని చదివించి - గుమాస్తాగా తయారుచేసి ఉండేవాడు. కానీ శ్రమజీవుల బాధ్యతలు వేరు. ఆడ, మగ, పిల్లలు - అందరూ ఇంటి బాధ్యతలను సమంగా పంచుకుంటారు. తాగేది గంజినీళ్ళయినా కండలు తిరిగిన శరీరంతోవున్న అప్పారావు అయిదారుగురింట్లో లోటపనికి కుదిరి - మధ్యాహ్న సమయంలో సామానులు మోసి డబ్బు బాగానే సంపాదించేవాడు.

సరైన వైద్య సదుపాయం లేకపోవడం వల్ల అప్పారావు తండ్రికి జబ్బునించి కోలుకోవడానికి కొద్ది నెలలు పట్టింది ఆ తర్వాత కూడా అతనికింకా రిక్షా లాగేటంత శక్తి రాలేదు. తన కొడుకు చదువుగురించి అప్పారావు తండ్రి తన రిక్షా యజమాని దగ్గర మొర పెట్టుకోగా ఆయన "వాణ్ణి చదివించి ఏం చేసావురా. బియ్యే చదివినా ఉద్యోగాలు దొరకటం లేదీ రోజుల్లో. దొరికినా ఏదో చిన్న గుమస్తా ఉద్యోగం. అన్నాళ్ళు చదివితే ఆ ఉద్యోగంలో వచ్చే సంపాదన మివాడిప్పుడే తెళ్ళ జూస్తున్నాడ ...." అన్నాడు. అప్పారావు తండ్రికి అది నిజమేనని తోచి కొడుక్కి కూడా చెప్పాడు. అప్పారావుకీ అది నిజంలాగే కనిపించి మనసులో కూడా చదువుకోవాలన్న కోరికకు స్వస్తి చెప్పాడు

పద్దెనిమిదేళ్ళు వచ్చేక అప్పారావు రిక్షా లాగడం మొదలుపెట్టాడు. కొత్తలో కష్టమే అనిపించినా తర్వాత అతనికి అలవాటైపోయింది. రాత్రింబవళ్ళు కష్టపడి రిక్షా తొక్కి అతను డబ్బు నిలవేయడానికి ప్రయత్నించాడు. రోజూ సంపాదనలో విధిగా రెండ్రూపాయలు నిలవేయాలని నియమం పెటుకున్నాడు. యజమానికివ్వాల్సిన అద్దె పోనూ అతనికెప్పుడూ కనీసం అయిదార్రూపాయలు మిగుల్తూండేవి. ఈ విధంగా నిలవేసిన డబ్బుతో - రిక్షా లాగడం మొదలెట్టి రెండేళ్ళయినా తిరక్కుండా అతను స్వంత రిక్షా కొనుక్కోగలిగాడు. తండ్రి జీవితకాలంలో సాధించలేనిది - అతను రెండు సంవత్సరాలలో సాధించాడు.

కొడుకు చేసిన పనికి అప్పారావు తండ్రి చాలా సంతోషించాడు కానీ - అతని రిక్షా యజమానికి మాత్రం అప్పారావు వరస నచ్చలేదు. శ్రమజీవులు డబ్బు నిలవేయడం నేర్చుకోరాదన్నది ఆయన అభిమతం. అతన్నిచూసి ఇతరులు కూడా ఇలాంటివి నేర్చుకుంటే తనకు ప్రమాదమని ఆయనకు తోచింది. అప్పారావు దృష్టి సుఖజీవనం వైపు మళ్ళించడం ఎంతైనా అవసరమని ఆయన అభిప్రాయపడ్డాడు. ఆ ప్రయత్నం లోనే ఆయన నెలకు రెండువందల రూపాయల జీతంమీద అప్పారావును తన ఇంటి పనులకూ, తోటపనికీ కుదుర్చుకున్నాడు. రెండుపూటలా భోజనంకూడా పెడతారు.

రిక్షాల యజమాని చంద్రశేఖరంగారిని

లక్షాధికారి అంటే ఆయన్ను చిన్న బుచ్చడమే అవుతుంది. ఆ నగరంలో ఆయనకు ఛాలా వ్యాపారాలతోపాటు చెప్పుకోదగ్గ పలుకుబడి వుంది. ఆయన సంపాదనలో కొంతభాగం రిక్షాల అద్దెవల్లనే అయినప్పటికీ ఆయన ఎప్పుడూ రిక్షా ఎక్కడు. ఆయనకు స్వంతానికి రెండు కార్లున్నాయి. విశాలమైన ఆవరణలో అందమైన భవంతి ఉంది. అప్పారావు లాంటి వాడిని ఒక రోజల్లా ఎంగేజ్ చేసేటంత పని కూడా ఆ ఆవరణకు, భవంతికీ వున్నాయి.

అప్పారావిదివరలో చంద్రశేఖరం గారింట్లో రోజూ ఒక గంట చొప్పున తోట పని చేసేవాడు. అతని పనితనం, సిన్సియారిటీ చంద్రశేఖరంగారిని అప్పటోనే ఆకర్షించాయి. అయినా ఆయన అంతగా పట్టించుకోలేదు. అప్పారావు రిక్షా తొక్కడం మొదలుపెట్టేక అదే సిన్సియారిటీని ఆ వృత్తిపట్ల చూపించేసరికి ఆయనకు భయం వేసి - ఇటువంటి వాడివల్ల శ్రామికుల ఆలోచనల్లోనే మార్పు వచ్చే ప్రమాదాన్ని పసికట్టాడు. అదేసమయంలో ఆ సిన్సియారిటీని తన సేవకు అంకితం చేయాలని కూడా ఆయనకు తోచింది. అప్పుడే నమ్మకస్తుడైన ముసలి పని వాడొకడు ఆయన ఇంట్లోంచి తప్పుకున్నాడు. వాడి స్థానమే అప్పారావుకు లభించింది.

చంద్రశేఖరం గారింట్లో పనిచేయడానికి అప్పారావు వెంటనే ఒప్పుకున్నాడు. అందుకు కేవలం డబ్బు కారణంకాదు. అతనికో ఆశవుంది. ఆ ఆశ నెరవేరగలదనే నమ్మకమూ వుంది. అతని ఆశ గురించి విన్నవారెవరైనా నవ్వి పోవచ్చుకానీ అప్పారావుకు మాత్రం నవ్వురాదు. ఆ ఆశను తల్చుకున్నప్పుడల్లా అతని శరీరం పులకరించిపోతుంది.

చంద్రశేఖరంగారికి పెళ్ళై అత్తవారింటి కెళ్ళిపోయిన ఒక కూతురూ, యూనివర్సిటీలో చదువుకుంటున్న ఒక కొడుకూ, పెళ్ళి కావాల్సిన ఒక కూతురూ వున్నారు. పెళ్ళి కావాల్సిన ఆఖరమ్మాయిపేరు ఇందుమతి. ఇంట్లో అంతా ముద్దుగా ఇందూ అని పిలుస్తారు. అప్పారావు మాత్రం ఇందమ్మా అని పిలుస్తాడు.

ఇందుమతి అందగత్తె అవుననడం సులభమో, కాదో తెలియదుకానీ కాదనడం మాత్రం చాలా కష్టం. ఆమె నాజూగ్గా ఉంటుంది. మంచి బట్టలు వేసుకుంటుంది. ఈ రెండు లక్షణాలూ వున్న ఆడవాళ్ళంతా అప్పారావు కంటికి యింపుగానే అగుపిస్తారు.

పూర్వం చంద్రశేఖరంగారింట్లో అప్పారావు తోటపని చేసేటప్పుడు అతనికి ఇందుమతితో కాస్త ఎక్కువగానే పరిచయముండేది. ఆమె అతని కబుర్లు విని ఆనందించేది. ఆమెని సంతోషపెట్టడానికి అప్పారావు అవీ ఇవీ కల్పించి పిచ్చికబుర్లు చాలా చెప్పేవాడు. ఇందుమతి సంతోషం పట్టలేక చప్పట్లు చరిచేసేది. ఆమెను నవ్వించడం కోసం అప్పారావు రకరకాల జంతువులనీ, సినిమా యాక్టర్లనీ అనుకరించి వెకిలి చేష్టలు చేసేవాడు. ఆమె అదేపనిగా నవ్వుతూంటే అతని శరీరం పులకరించి పోయేది.

అప్పారావు తరచుగా సినిమాలు చూస్తాడు. అద్దెకు తెచ్చుకుని తెలుగు నవలలు చదువుతాడు. అతనికి రంగుల కలలంటే ఇష్టం. తన కలలు నిజమవుతాయన్న ఆశతో నెలకొక రూపాయి వెచ్చించి లాటరీ టికెట్ కొంటాడు.

అప్పారావు చదివే నవలలు రెండే రెండు రకాలు. ఒకటి - ప్రేమ కథలు. వీటిలో అంతస్థులతో నిమిత్తం లేకుండా

ఆనాడు *ఫర్మానాలు
ఈనాడు తీర్మానాలు
వాటికి వణికింది లేదు
వీటికి బెణికింది లేదు.

—దాశరథి

* నవాబు జారిచేసిన ఆదేశాలు

ప్రేమ పుట్టుకొచ్చి కొన్ని కష్టాలుపడి చివరకు విజయం సాధిస్తుంది. రెండు- సెక్సు కథలు శరీరాన్నదొకరకమైన తాపానికి గురిచేసి - అందులోనే ఏదో ఆసక్తిని పుట్టించే రకమివి.

ఇవీ - సినిమాలూ కలిసి అప్పారావును ఇందుమతి పట్ల ఆశలు పెంచుకునేలా చేశాయి. చిన్నతనంలో ఇందుమతి తన సమక్షం కోసం పరితపించిపోయేదనీ అందుక్కారణం ప్రేమేననీ అతనికి తోచింది. చిన్నతనంలో విడిపోయి మళ్ళీ ఇప్పుడు కలుసుకున్నారు ప్రేమికులు.

ఇప్పుడు ఇందుమతికి పద్దెనిమిదేళ్ళు. అప్పారావుని చూస్తూనే ఆమె నవ్వింది. ఇప్పటికీ ఆమెకు తోటలో గడిపే అలవాటు పోలేదు. ప్రతిరోజూ ముఖ్యంగా సాయం సమయాల్లో విధిగా ఆమె తోటలో విహరించి తీరాలి. ఆ సమయంలో అప్పారావును పలకరించి ఆ కబురూ, ఈ కబురూ అడుగుతూండేది. చిన్నతనంలో అతను

# ఆనందమార్గం

## ఆత్మరక్షణ



సుబ్బయ్య : మావాడు లారీ డ్రయివరుజ్జోగం సేస్తానంటావున్నాడండీ నాయుడుగారూ,

నాయుడు : సేత్తే సేత్తాడు కాని నువ్వాడి దారి కడ్డు రామాక.

★

తల్లి : రాము నిన్న కొట్టాక ఏమయింది తల్లీ!

గీత : మూడోసారి మళ్ళా కొట్టాడమ్మా!

తల్లి : మరి రెండోసారి కొట్టినపుడే ఎందుకు చెప్పలేదు?

గీత : రెండోసారి మరి నేను కొట్టానమ్మా!

★

పిల్ల : అమ్మా ఎవరో పోగొట్టుకున్న బంతి నాకు దొరికింది.

తల్లి : అది పోగొట్టుకున్న బంతని ఎలా తెలుసునే!

పిల్ల : మరి! పక్కింటి అబ్బాయి ఇంకా దాని కోసం వెతుకుతున్నాడుగా!

★

ప్రయాణికుడు : (ఓడ కెప్టెన్‌తో) ఏమిటి? ఏమయింది? ఏమన్నా పాడయిందా ఓడకు?

కెప్టెన్ : అవును! చుక్కాని విరిగి పోయింది.


ప్రయాణికుడు : అంతేనా! అయినా అది నీటిలో ఉండేదేగా! ఎవ్వరికీ తెలియదులే!

★

(ఆరు పదులు దాటిన బామ్మ. మనుమడితో)

బామ్మ: ఆ రోజుల్లో ఏదన్నా చదువుకుని వుంటే యిప్పుడు నేనూ ఏదో ఒక నవల రాసేదాన్ని. బొత్తిగా ప్రౌఢైక్కడంలేదు.

—పి. రామకృష్ణ, వెంకటగిరి




సినిమా యాక్టర నను కరించడం ఒర్తు-సి ఏదో దృశ్యం చెప్పి అది ఎయే యాక్టరలా చేస్తాడో అడగేది. అప్పారావు చెబుతూంటే ఆమె విరగబడి నవ్వుతుంది. ఒకో సారి ఎంతలా నవ్వుతుంగంటే తన పైట జారి పోయినా గమనించదు ఆ దృశ్యం చూసి నపుడు అప్పారావు శరీరం ఏదోలాగై పోయి అనుకరణ ఆగిపోతుంది. అయినా ఇందు మతి వెంటనే పైట సవరించుకోదు. నెమ్మ దిగా సవరించుకుంటుంది.

ఒక పర్యాయం తోటలో గొంగళి పురుగు ఇందుమతి కాలిమీదకు ఎక్కింది. కెవ్వుమని అరిచి కాలు విదిలించుకోబోయిం దామె అలా విదిలించుకోవడంలో పట్టు తప్పి పడిపోబోతే అప్పారావు చటుక్కున ఆమెను పడకుండా ఆపాడు ఆ మాత్రం స్పర్శకు అతని ఒళ్ళు వేడెక్కిపోయింది. ఇందుమతి క్షణకాలం అలాగుండిపోయి - తర్వాత నిలదొక్కుకుని. "చాలా థ్యాంక్సురా ." అంది. "నీకే నేను థ్యాంక్సు చెప్పాలి " అనుకున్నాడు అప్పారావు మనసులో.

ఒక మగవాడిమీద ఆడదానికి ప్రేమను పుట్టించడానికీమాత్రపు సంఘటనలు చాలు నని అప్పారావు పుస్తక. చలన చిత్రానుభవాలు చెబుతున్నాయి అందుకే అతనిలో ఆశ నానాటికీ పెరుగుతోంది

అప్పారావంటే ఇందుమతికి ప్రేమ ఉన్నదోలేదో తెలియదుగాని - అభిమానం. నమ్మకం మాత్రం వున్నాయి ఆమెకు సంబంధించిన చాలా పనులు అప్పారావే చూడాలి ఆమె బట్టలు తను డ్రైక్లీనింగ్ కివ్వాలి ఆమెకు కావలసిన టాయిలెట్ సామాను అతనే తేవాలి

ఒకరోజు లాక్టోకాలమిన్ బజారునుంచి తెచ్చి-ఇందుమతి కివ్వడంకోసం ఆమె గది లోకి వెళ్ళాడు అప్పారావు. అతను వెళ్ళే సరికి ఆమె నిలువు టద్దంముందు నిలబడి బ్రా హుక్సు పెట్టుకుంటోంది లంగా వేసు కుంది. కాని ఇంకా చీర కట్టుకోలేదు. బహుశా అప్పుడే స్నానం చేసి వచ్చి వుంటుంది. సాధారణంగా ఆమె గదిలోకి అప్పారావు తప్ప ఎవ్వరూరారు.

నిలువుటద్దంలోంచి ఇందుమతి నవ్వు ముఖం కనిపించింది అప్పారావుకు "బట్టలు వేసుకుంటున్నాను అక్కడ పెట్టి వెళ్ళరా" అందామె. ఆమె స్వరంలో కోపంగా , మందలింపుగానీ లేవు అప్పారావు మాత్రం వెంటనే అక్కణ్ణుంచి వెనక్కు వెళ్ళిపోయాడు.

ఆ సమయంలో తనక్కడికి వస్తానని తెలుసు. అయినంత సేపు తలుపులు తీసి అరనగ్నంగా ఎందుకుంది?

ఇందుమతి తనను ప్రేమిస్తోందనీ. లేదా కోరుతోందనీ అప్పారావుకు అను మానం వేసింది కాని. అతను తనకు తానే ఏమీ చొరవ తీసుకోలేదు అంతస్థులో చంద్రశేఖరంగారికి తనకూ చాలా తేడా ఉంది. ఆయన కోపానికి గురైతే తను బతక లేడు. ఇందుమతే తనను ప్రేమించి తన కోసం ఏమైనా చేయాలనుకుంటే అది వేరే సంగతి అటువంటి ఆ సంగతి ఆమెద్వారానే బయటపడాలి.

చదివిన ప్రేమ కథలు తనకూ, ఇందుమతికీ పెళ్ళవుతుందని ఆశ చూపిస్తుంటే .. చూసిన సినిమా కథలు . కనీసం ఇందుమతిని రహస్యంగా అనుభవించైనా ప్రసాదిస్తుందని ఆశ పెడుతున్నాయి. ఈ రెండు ఆశలకూ జీవం పోస్తూ ఏవో సంఘటనలు జరుగుతూనే ఉన్నాయిగానీ - ఇందుమతి ఎన్నడూ తనకుతానై తన మనసులో అప్పారావుకున్న స్థానం గురించి చెప్పలేదు.

ఇలావుండగా ఇందుమతి అక్క రాణి పుట్టింటికి వచ్చింది. రాణికి ఇందుమతి అప్పారావు గురించీ. అతనిలోని విశేషాలను గురించీ చెప్పింది. అప్పారావు అను కరణ విద్యలను చూసి రాణి కూడా ఆనందించి మెచ్చుకుంది. అక్కచెల్లెళ్ళిద్దరూ అప్పారావు సమక్షంలో ఎన్నో కబుర్లు చెప్పుకునేవారు వాటిలో ఇందుమతి తరచుగా ప్రేమ గురించి అడుగుతూ వుండేది.

"మనం ఒక మనిషిని అంతస్థుతో

మే 1978 బహుమతులు గెలిచినవారు

శ్రీ గోవిందరావు హోస్పేట (ఎ పి)

శ్రీ సి. సి. పరోహభట్టాచార (ఎమ్ పి) ఎంట్రీ ఫీజు ది

బహుమతులు : వాచ్, కెమెరా, టేపరికార్డర్, రకార్డు ప్లేయర్ ప్రెషర్ కుక్కర్ (చిట్ పద్ధతిపై మా అభీష్టంపై ఏదో ఒక బహుమతి.) కన్సొలేషన్ లేక మూడవ బహుమతి సూపర్ డీలక్స్ 3 బాండ్ ట్రాన్సిస్టర్ అమ్మకం ధర 135/- ఇది అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానం ఖాయమైనది మరియు న్యాయరీత్యా బద్ధమైనది మరియు

ఇది ముఖ్యమైన షరతుగల పోటీ లేపోతే దీనిలో పాత్ర వహించవద్దు

| | | |
|---|---|---|
| 6 | 11 | 4 |
| 5 | 7 | 9 |
| 10 | 3 | 8 |

నిబంధనలు : తెల్లకాగితంపై నమూనాలో ఇవ్వబడిన రీతిగా గళ్ళ గడి 4 నుండి 12 వరకు గల అంకెలను ఒకసారి మాత్రమే వాడి ఎటు కూడినా మొత్తం 24 రావలయును. 2. బహుమతి గెలిచినవారు పోస్టేజి ప్యాకింగ్ మొదలగు ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. 3 ఒకకుటుంబము ఒకి వహోయమునకు 21 ఎంట్రీ మాత్రమే పంపాలి 4. మా కార్యాలయమునకు మొదటగా చేరిన ఎంట్రీకు స్పెషల్ బహుమతి ఇవ్వబడును. 5. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపండి. వివాదములు అలీగఢ్ జ్యూరిస్‌డిక్షన్‌లో మాత్రమే.

ఆఖరి పోస్టింగ్ తేదీ : 24 7-78

MAYUR TRADERS (AJWV 74 ALIGARH-30.

నిమిత్తంలేకుండా ప్రేమించి, పెళ్ళి చేసుకో వచ్చా?" అనడిగింది ఇందుమతి.

అవన్నీ కథల్లోనేగానీ జీవితంలో సాధ్యం కావు" అంది రాణి.

"ఒకవేళ నేనే ఎవర్నయినా ప్రేమించా ననుకో. అతగాడు చాలా పేదవాడనుకో, నాన్నగారా పెళ్ళికి ఒప్పుకోలేదనుకో- ఏం చేయాలి?"

"నాన్నగారు చెప్పినట్లు చేయాలి...." అంది రాణి.

"చస్తే అలా చేయను. నేననుకున్న వాణ్ణే పెళ్ళి చేసుకు తీరతాను అవసరమైతే ఈ సిరిసంపదలనూ, బంధుత్వాలనూ, మమకారాలనూ తెంచేసుకుంటాను అప్పుడు కనీసం నువ్వైనా నన్ను నీ చెల్లెలుగా ఆదరిస్తావా?" అంది ఇందుమతి.

రాణి చెప్పిన జవాబు అప్పారావుకు ఎక్కలేదు. అతని కళ్ళ ముందేదో దృశ్యం మెదుల్తోంది. ఇందుమతి అప్పారావును తండ్రికి చూపించి అవసరమైతే ఇతనితో కలిసి కూలిపనైనా చేస్తాను. నీ గడప మాత్రం తొక్కను అంటోంది. అప్పారావామె చేయి అందుకున్నాడు. ఇద్దరూ కలిసి ఈ విశాల ప్రపంచంలోకి నడిచారు.

ఆ తరాత తను ఆనందమయ సంసార జీవితం గురించి కూడా రకరకాల దృశాలు అతని కళ్ళముందు మెదుల్తున్నాయి. "వాడి ముఖం చూడు...." అని రాణి అనే వరకూ.

అతని ముఖంలో అనుభూతు లెలాగున్నాయోకానీ అని రాణి. ఇందుమతు లిద్దరికీ నవ్వు తెప్పించాయి.

ఇటువంటి సంభాషణలు చాలా జరిగి అప్పారావు ఆశలు ఇంకా ఇంకా వృద్ధి చెంద సాగాయి. అయితే ఈ విధమైన ఆశ లన్నింటినీ బ్రద్దలుచేస్తూ ఒకరోజు చంద్రశేఖరం గారింట్లో పెద్ద గొడవ జరిగిపోయింది.

ఇందుమతి అంతస్థులో తన కన్ని విధాలా తక్కువైనవాణ్ణి ప్రేమించిందికాని. అతను అప్పారావు కాదు. ఆ ఊళ్ళోనే చిన్న ఉద్యోగం చేసుకుంటున్న భానుమూర్తి. భానుమూర్తితో వివాహానికంగీకరించని పక్షంలో తను ఇల్లు వదిలి వెళ్ళిపోతానంటోంది ఇందుమతి. చంద్రశేఖరంగారు అగ్గిమీద గుగ్గిలమైపోతున్నారు. ఇందుమతి ఏ మాత్రమూ లక్ష్యపెట్టడంలేదు.


భానుమూర్తిని అప్పారావు చూశాడు. అతను ఒకటి రెండుసార్లు చంద్రశేఖరం గారింటికి వచ్చాడు. అతనేం పెద్ద అందగాడు కాదు. సన్నగా, పొడుగ్గా ఉంటాడు. చామన చాయరంగు. అతనొక పర్యాయం రోడ్డుమీద నడుస్తూ కారు క్రింద పడబోతూన్న ఇందుమతిని చటుక్కున లాగి రక్షించాడు. క్షణకాలపు ఆ స్పర్శ. అనుభూతి - ఇందుమతి అతనిపై శాశ్వత ప్రేమను కలిగించాయి. సాధారణంగా కార్లలో తిరుగుతూండే ఇందుమతి ఆ రోజున రోడ్డుమీద నడవడం అతని అదృష్టం.

ఇంట్లో పోరాటంలో అంతిమ విజయం ఇందుమతిదే అయింది. చంద్రశేఖరంగారు తల్చుకోగానే భానుమూర్తి అంతస్థుమారింది ఆ ఊళ్ళోనే అతనికి చాలామంచి ఉద్యోగం దొరికింది. ఇందుమతికీ. భానుమూర్తికీ పెళ్ళయింది.

అప్పారావుకో విషయం అర్థంకాలేదు. తను ఇందుమతితో భానుమూర్తికన్నా చాలా దగ్గర సాన్నిహిత్యం సంపాదించాడు. భానుమూర్తి నామె ప్రేమించడానికి దారి తీసిన సంఘటనల కంటె బలమైనవే తమ ఇద్దరి మధ్యా జరిగాయి. అయినా ఆమె తనను ప్రేమించలేదు. కారణమేమిటి?

అప్పారావుకు జవాబు దొరకడానికికొంత కాలం పట్టింది. ఏడాది తర్వాత ఇందుమతి పురిటికి పుట్టింటికి వచ్చింది. ఆమెకో ఆల్సేషియన్ కుక్క వుందిప్పుడు. అదామెను వదిలీ. దాన్నామె వదిలీ క్షణంకూడా వుండలేదు. ఆమెతోపాటు కుక్కకూడా పుట్టింటికి వచ్చింది. రాగానే ఆమె అప్పారావుకు కుక్క గురించి చెప్పింది. దాని చేష్టలు వర్ణించి చెప్పి సంబరపడింది. అప్పటి కప్పుడు దానిచేత కొన్ని చేష్టలు చేయించి అప్పారావు అభినందనల కోసం ఎదురు చూసింది.

మర్నాడామె గదిలోకి వెళ్ళబోతూ తలుపుల దగ్గరే ఆగిపోయాడు - యూ- సిల్లీ - తప్పు. నువ్విక్కడుండకూడదు. నేను బట్టలు మార్చుకుంటున్నాను. వెళ్ళు. ప్లీజ్ గో ...." అంటోంది ఇందుమతి. మరు క్షణంలో కుక్క బయటకు వచ్చింది. ★



# సుభాషితాలు

చెడ్డ పని చేసి చూపించే సత్తువలేక- మంచి సలహాల్తో విసిగిస్తాడు వృద్ధుడు.

—లారోషి ఫోకాల్డు

* * *

యవ్వనం ఒక పెద్ద పొరపాటు. నడి వయస్సు ఒక భయంకర సంఘర్షణ. వార్ధక్యం ఒక పెద్ద చింత.

—బెంజిమిన్ డిస్రైలి

* * *

మనకి సంభవించేవి రెండు రకాల ఆపత్తులు. ఒకటి మనకు పట్టిన దురదృష్టం. రెండోది మరొకరికి పట్టిన అదృష్టం.

—లాబ్రుయరీ

* * *

ముసలాళ్ళకు తమకేం కావాలో తెలుసు. కుర్రకారుకి తెలీదు.

—పెర్సాల్ స్మిత్

* * *

వార్థక్యం, వివాహం అంతా కోరతారు. తీరా పొందాక అంతా విచారిస్తారు.

—ఫుల్లర్

* * *

స్త్రీ నరకానికెళ్ళడం అంటే ముసలిదవడం.

—నీనాల్డి లెక్లొస

* * *

అనుభవంబట్టి పురుషుకి వయస్సు. చూపులను బట్టి స్త్రీ వయస్సు నిర్ణయించవచ్చు.

—మార్టిమర్ కాలిన్స్

* * *

అయ్యో ముందు చచ్చిపోతానే అని మొగాడు, అంత వెనక ఎందుకు పుట్టానా అని ఆడదీ ఏడుస్తారు.

—మెన్కెన్

* * *

నేటి సమాజంలో రెండు రకాల నీతులున్నాయి. ఒకటి బోధిస్తాం కాని ఆచరించం, రెండోది ఆచరిస్తాం కాని పైకి చెప్పం.

—బెర్ట్రండ్ రసెల్

సేకరణ : తోకల నారాయణరావు